ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




మహబూబాబాద్

గురువారం 14 మార్చి 2024

3

బుధవారం ఉష్ణోగ్రతలు | గరిష్టం : 37.5°C | కనిష్టం : 22.5°C




రంజాన్ వేళలు

ఇఫ్తార్ : గురువారం సా : 6.31 గం..

సహర్ : శుక్రవారం ఉ : 5.02 గం..

పొలిటికల్.. హైడ్రామా!



కన్నీరు పెట్టుకుంటున్న అరూరి రమేష్



అరూరి రమేష్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లకుండా అడ్డుకుంటున్న అనుచరులు

- మీడియాతో మాట్లాడకుండా రమేష్‌ను బలవంతంగా తీసుకెళ్లిన ఎర్రబెల్లి, బస్వరాజు, తదితరులు
- ఎర్రబెల్లి కారుకు అడ్డుపడిన అరూరి మద్దతుదారులు
- ఉద్రిక్తత మధ్య కేసీఆర్ వద్దకు చేరిన మాజీఎమ్మెల్యే
- పోటీకి నో చెప్పిన అరూరి.. అభ్యర్థిగా కడియం కుమార్తె కావ్య పేరు ప్రకటన
- వరంగల్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టిన బీజేపీ.. అరూరి కోసమేనని చర్చ
- అభ్యర్థి కోసం నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల అభిప్రాయాల సేకరణలో కాంగ్రెస్
- ఉత్కంఠ రేపుతున్న ఓరుగల్లు రాజకీయం

(వరంగల్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఎత్తులు పైఎత్తులతో ఓరుగల్లు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీజేపీలో చేరిక వ్యవహారం నేపథ్యంలో ఏర్పడిన పొలిటికల్ హైడ్రామాతో మరింత ఉత్కంఠ ఏర్పడింది. బీజేపీలో చేరాలనుకున్న రమేష్‌ను అధినేత బుజ్జగించినా ఆయన శాంతించపోవడంతో.. కేసీఆర్ అనూహ్యంగా కడియం శ్రీహరి కుమార్తె కావ్యను అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే రెండో జాబితా ప్రకటించిన బీజేపీ మహబూబాబాద్‌కు అజ్మీర సీతారాం నాయక్‌ను ఖరారు చేయగా.. వరంగల్ స్థానాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టింది. అరూరి రమేష్ కోసమే ఆ పార్టీ ఎదురుచూస్తోందన్న చర్చ జరుగుతోంది. మరో వైపు అభ్యర్థి ఎంపిక కోసం కాంగ్రెస్ గాంధీభవన్ లో నేతల అభిప్రాయాల సేకరణ చేపట్టడంతో ఓరుగల్లు రాజకీయాలు రసకందాయంగా మారాయి.

అరూరిని బలవంతంగా తీసుకెళ్లిన బీఆర్ఎస్ నేతలు..

బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న వరంగల్ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాకులు మంద కృష్ణతో కలిసి బీజేపీ అగ్రనేత అమిత్‌షా, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితర నేతలను కలిసి టికెట్‌పై హామీ పొందారు. ఈ క్రమంలోనే బుధవారం తన ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించి, బీఆర్ఎస్‌కు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. తన వ్యూహంలో భాగంగా బుధవారం ఉదయం 10గంటలకు తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు లేఖ కూడా తయారు చేసుకున్నారు. అప్పటికి తన ఇంటికి వచ్చిన అనుచరులతో మాట్లాడిన ఆయన పార్టీలో తనకు గుర్తింపు లేదని, ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆ తర్వాత ఉదయం 11గంటల సమయంలో ప్రెస్‌మీట్ పెట్టేందుకు సిద్ధమవుతుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ తదితరులు అక్కడికి చేరుకుని.. అరూరి రమేష్‌ను ఇంట్లోకి తీసుకెళ్లారు. పార్టీ మారడాన్ని మానుకోవాలని, బీజేపీలోకి వెళ్లితే భవిష్యత్తు ఉండదని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. ఇందుకు అరూరి ససేమిరా అన్నారు. ఈ లోపు బయటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, అరూరి మద్దతుదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు తన అనుచరులతో కలిసి అరూరి ఇంటికి చేరుకుని.. రమేష్‌ను హైదరాబాద్ తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా అరూరి మద్ధతుదారులు వారిని అడ్డుకున్నారు. దీంతో తాము హరీ‌ష్‌రావు పంపి స్తేనే వచ్చామని బీఆర్ఎస్ నేతలు చెప్పగా.. అరూరి రమేష్ అనుచరులు నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. చివరకు దయాకర్‌రావు స్వయంగా రమేష్‌ను తన కారులో ఎక్కించుకోవడంతో అరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. ఎట్టకేలకు ఉద్రిక్తత మధ్య అరూరి రమేష్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకుని కంగుతిన్న బీజేపీ నేతలు రమేష్ నివాసం వద్దకు చేరుకున్నారు. హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఇక అరూరిని హైదరాబాద్ తీసుకెళుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మంది బీజేపీ కార్యకర్తలు జనగామ మండలం పెంబర్తి వద్ద ఎర్రబెల్లి వాహనాన్ని అడ్డుకుని వెనుక సీట్లో కూర్చున్న అరూరి రమేశ్‌ను బలవంతంగా కిందికి దింపారు. ఈ క్రమంలో అరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించి ఎర్రబెల్లితో ఎందుకు వెళ్తున్నారని నిలదీశారు. ఈ విషయాన్ని దశమం తరెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి చెప్పగా అక్కడే కిషన్‌రెడ్డి అరూరిరమేష్‌తో మాట్లాడారు. అయితే తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో హైదరాబాద్‌కు వెళ్తున్నానని, మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. దీంతో కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



పెంబర్తి వద్ద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న అరూరి

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసేందుకు సిద్ధమైన అరూరి



కేసీఆర్‌తో సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నేతలు

అరూరి పేరు ప్రతిపాదించిన కడియం.. పోటీకి నో చెప్పిన రమేష్

అరూరి రమేష్‌ను తీసుకుని తెలంగాణభవన్‌కు చేరకున్న బీఆర్ఎస్ నాయకులతో అధినేత కేసీఆర్ సమావేశం నిర్వహించారు. అరూరి రమేష్ పార్టీ మార్పుపై చర్చించారు. అయితే తనకు పార్టీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ నేతల వల్లే ఓడిపోయానని అరూరి ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. అనంతరం ముఖ్యనేతల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ క్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అరూరి పేరును ప్రతిపా దించగా.. మిగతా నేతలు కూడా ఓకే చెప్పారని, కానీ తాను మాత్రం పోటీ చేసేది లేదని అరూరి రమేష్ పేర్కొ న్నట్టు సమాచారం. అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో కేటీఆర్ రమేష్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో.. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా చివరకు కడియం కావ్య పేరును ప్రకటించారు. ఇక పలుస్థానాలకు రెండోజాబితాలో అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ మహబూబాబాద్ స్థానానికి సీతారాంనాయక్‌ను ప్రకటించి.. వరంగల్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టింది. దీంతో అరూరి ఎపిసోడ్ ఇంకాపూర్తి

మిగతా 6వ పేజీలో..

అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ ఫోకస్

కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తోంది. వరంగల్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా పేరున్న దొమ్మాటి సాంబయ్య పేరు ఖరారైందనే ప్రచారం జరిగింది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ మంత్రితో పాటు మరో ఇద్దరుముగ్గురు కీలక నేతలు సాంబయ్య అభ్యర్థిత్వంపై అభ్యంతరాలు తెలపటంతో పెండింగ్‌లో పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరినే ఎంపీగా బరిలో దింపాలని కొందరు కాంగ్రెస్ నేతలు రాయబారాలు నడిపినా ఫలించకపోవడంతో ఆ పార్టీ అభ్యర్థిని వెతికే పనిలో పడింది. ఇందులో భాగంగా పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల అభిప్రాయాలను హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏఐసీసీ వ్యవహరాల ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షి సేకరించారు. రెండు,మూడు రోజుల్లో దీనిపై ఉత్కంఠ వీడుతుందన్న చర్చ జరుగుతోంది.

ఉత్కంఠకు తెర

- వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య

రాంనగర్, మార్చి 13 : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపిక విషయంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ప్రకటించారు. ఈ స్థానం కోసం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, కడియం కావ్య తీవ్రంగా పోటీ పడ్డారు. ఈ క్రమంలోనే పార్టీ పట్ల ఒకింత అసంతృప్తితో ఉన్న అరూరి రమేష్ బీజేపీలో చేరికకు సిద్ధమవడం, అధినేత బుజ్జగించినా ఆయన పోటీకి సుముఖత వ్యక్తం చేయకపోవడంతో పార్టీ అధిష్ఠానం కడియం కావ్య వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది. ఇక సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్లు తెలిసింది. బీఆర్ఎస్ సీనియర్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి, వినయరాణి దంపతుల కుమార్తె అయిన కడియం కావ్య 1983 ఏప్రిల్ 10న జన్మించారు. ఎంబీబీఎస్ చదివిన ఆమె ఎండి.నజీరుల్లా షేక్‌ను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కూతుళ్లు కాగా.. కావ్య ఫాతిమా రిలీఫ్ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు ఆమె ఈ పార్లమెంట్ ఎన్నికలతో రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు.



మానుకోట బీజేపీ ఎంపీ అభ్యర్థిగా
సీతారాంనాయక్

మహబూబాబాద్, మార్చి13 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ పేరు ఖరారైంది. ఈ మేరకు పార్టీ కేంద్ర కమిటీ బుధవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో 1957ఆగస్టు 20న జన్మించిన సీతారాంనాయక్ పీహెచ్‌డీ పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పనిచేసిన సీతారాంనాయక్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి.. 2009 ఎన్నికల్లోనే రాజకీయ రంగ ప్రవేశానికి పావులు కదిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నించారు. తర్వాత తెలంగాణ ఉద్యమంలో మరింత క్రియాశీలకంగా పనిచేసి స్వరాష్ట్ర సాధన అనంతరం 2014ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీచేసి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తర్వాత 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్టింగ్ ఎంపీగాఉన్న సీతారాం నాయక్‌ను పక్కనబెట్టి మాజీ మంత్రి రెడ్యానాయక్ కుమార్తె, మాజీ ఎమ్మెల్యే మాలోతు కవితకు టికెట్ కేటాయించారు. నాటి నుంచి పార్టీ పట్ల అసంతృప్తితో ఉన్న సీతారాంనాయక్ పలు సందర్భాల్లో నామినేటెడ్ పదవి కోసం ప్రయత్నించి భంగపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ అభ్యర్థిత్వం కోసం ఎదురుచూసినా నిరాశే ఎదురైంది. ఈసారి కూడా మహబూబాబాద్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించినా సిట్టింగ్ ఎంపీ కవితకే ఇవ్వడంతో సీతారాంనాయక్ తన భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టి ఇటీవల కిషన్‌రెడ్డి ఆహ్వానంతో ఢిల్లీ వెళ్లి తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపీలో చేరి అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్నారు.



మాజీ ఎమ్మెల్యే
సుధాకర్‌రావు కన్నుమూత

- వైద్య, సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు



సుధాకర్‌రావు మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎర్రబెల్లి

పెద్దవంగర/పాలకుర్తి, మార్చి 13 : పాత చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి) నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు మాజీ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు (74) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖమంత్రి, దివంగత నెమురుగొమ్ముల యతిరాజారావు-ఉమ్మడివరంగల్ మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ విమలాదేవి దంపతులకు 1950 ఏప్రిల్ 3న సుధాకర్‌రావు జన్మించారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కూతురు కార్తీక, కుమారుడు వెంకట అనంతరావు ఉన్నారు.

సుధాకర్‌రావు నేపథ్యం..

1969లో విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో పని చేసిన సుధాకర్‌రావు పలుమార్లు అరెస్టయ్యారు. ఆయన ఎంబీబీఎస్‌ను వరంగల్ కాకతీయ వైద్యశాలలో, చండీగడ్‌లో ఎండీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎండోక్రైనాలజిస్టుగా వైద్య సేవలందిస్తున్నారు. ఈ క్రమంలో 1975 నుంచి పలు వైద్యసేవా కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి 1999 ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత 2004ఎన్నికల్లో మరోసారి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఆయన ఓటమిపాలయ్యారు. 2009లో మళ్లీ టీడీపీ తరఫున టికెట్ ఆశించినా.. నియోజకవర్గాల పునర్విభజనలో చెన్నూరు పాలకుర్తి నియోజకవర్గంగా మారడంతో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో ఆయన గెలుపునకు కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో 2010లో కేసీఆర్ సమక్షంలో నాటి టీఆర్ఎస్‌లో చేరిన సుధాకర్‌రావు 2014ఎన్నికల్లో దయాకర్‌రావుపై ఓడిపోయారు. నాటి నుంచి టీఆర్ఎస్‌లోనే కొనసాగిన ఆయన 2023 ఎన్నికల ముందు తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా నియమితులయ్యారు. ఇక వైద్యుడిగా ఉమ్మడి రాష్ట్ర సీఎం స్వర్గీయ ఎన్టీరామారావుతో పాటు పలురంగాల ప్రముఖులకు ఆయన వైద్యసేవలు అందించారు. సుధాకర్‌రావు మృతితో అటు పాలకుర్తి నియోజకవర్గంతో పాటు స్వస్థలమైన పెద్దవంగర మండలంలో విషాదం అలముకుంది. గురువారం ఆయన అంత్యక్రియల నిర్వహణకు స్వగ్రామమైన పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సుధాకర్‌రావు మృతిపట్ల మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య సంతా పం తెలిపి.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

కదిలొచ్చిన.. కల్యాణ వీరభద్రుడు

కన్నుల పండువగా భద్రకాళి సమేత వీరభద్రుని రథోత్సవం.. భారీగా తరలొచ్చిన భక్తులు



కురవిలో వీరభద్రస్వామి, భద్రకాళిమాత రథోత్సవం, హాజరైన భక్తులు

కురవి, మార్చి 13 : భద్రకాళి సమేత వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా వీరభద్రుని రథోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. శైవ ఆగమశాస్త్రం ప్రకారం. గణపతిపూజ, పుణ్యావాహ జ్ఞనం, నవగ్రహపూజ, వాస్తుపూజ, వాస్తుహోమం, బలి హరణ, జిష్టికుంబం, దేవతాపూజాచారాలతో రథంలో విగ్రహ పూజలు జరిపారు. రథాన్నిలాగితే పాపాలుపోతాయని, కోరుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రతీతి. కల్యాణ వీరభద్రుడు, భద్రకాళి మాతలు పురాతన చెక్క రథంలో కదిలి వస్తుంటే.. భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. శివసత్తుల తాండవం, నేరడ కళాకారుల డుతల, కట్టెభజనల నడుమ రథోత్సవం సాగింది. గ్రామ నడిబొడ్డుకు రథం చేరిన తర్వాత మంగళవాయిద్యాలతో సంగీత విభావరి నిర్వహించారు. అర్చకులు బాలకృష్ణశర్మ, శ్రీకాంత్‌శర్మ, శ్రీనివాస్, విజయ్, అనిల్, పుణ్యమూర్తి ఈపూజాకార్యక్రమాలను కొనసాగించారు. రాత్రి 10 గంటల వరకు గ్రామపురవీధుల్లో భద్రకాళి సమేత వీరభద్రుడు మేళతాళాల మధ్య రథంలో ఊరేగించారు. ఊరేగింపులో తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన శివఅలంకరణ భక్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం రథాన్ని భక్తులు రథాన్ని లాగారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్, ఎస్పీ సుధీర్‌రాంనాథ్, డీఎస్పీ తిరుపతిరావు, దేవాలయ ఆలయ కార్య నిర్వాహణాదికారి సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీను, చిన్నం గణేష్, మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్, ఎర్ర నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ రథోత్సవ పూజా కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఎస్.హరిబాబు, అశోక్, పాశం అరుణ్‌కుమార్, పాండు పూల అలంకరణ చేయించారు. ఎస్సై గోపి, మహబుబాబాద్ ఎస్సై రమేష్‌లు బందోబస్తు నిర్వహించారు.

భూ కబ్జాదారులను వదిలిపెట్టం

- కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకుంటాం
- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



రజాలిపేటలో మాట్లాడుతున్న భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, మార్చి 13 : బీఆర్ఎస్ సర్కారు పాలనలో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, భూములను లాక్కున్నారని వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మహబూబాబాద్ మునిసిపల్ పరిధిలోని రజాలిపేటలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ గద్దెను బుధవారం ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, అందుకోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలను అమలు చేస్తుందని ఇప్పటికే మహిళలకు ఉచితబస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలకు పెంపు, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలవుతుండగా తాజాగా ఇందిరమ్మ ఇంటికోసం రూ.5 లక్షల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, రాష్ట్రఅధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మాజీ జడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ ఖలీల్‌పాషా, బానోత్ ప్రసాద్‌నాయక్, పోతురాజు రాజు, ఎడ్ల రమేష్, మిట్టకంటి రాంరెడ్డి, రాందాసు, ఆకుల శ్రీను, కృష్ణ, ఉపేందర్, నాగమల్లు, వీరన్న, మహిమూద్, రాజు, అఫ్జల్, పాషా పాల్గొన్నారు.

ఎల్బీజీ నగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన...

మహబూబాబాద్ మునిసిపల్ 16వవార్డు పరిధిలోని ఎల్బీజీనగర్‌కాలనీలో రూ.10లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మురళీనాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్, సీపీఎం మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, వార్డు కౌన్సిలర్ బానోత్ పద్మ, సీతారాం నాయక్, డౌలాగర్ శంకర్, భూక్య శ్రీను, అంబాల శివకుమార్, రావుల రాజు పాల్గొన్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మికళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎంఎం జోమో - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజిగిరి 1.30PM
ఏ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జిఎస్‌ఎమ్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీమాక్స్ - అమీర్‌పేట 7.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	స్క్రీమ్‌మాల్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX బిబి మాల్ - కూకట్‌పల్లి 4.10PM	శ్రీలక్ష్మి - చందానగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis సుధా - శాలిబండ 1.40PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.15	పిపిఆర్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR ప్రివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20		మూవీమాక్స్ - మౌలాలి
PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	ఏఎంబి - సిని ప్లానెట్ - అర్.సి.పురం		జె.పి. సినిమాస్ - చందానగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	10.50,1.35,4.30,7.35,10.30		10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీకృష్ణ క.మం. - జనగాం
బయ్యక్క - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ 70 - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్
బాలాజీ ఎ/సి - ములుగు
వెంకటేశ్వర 70 - చేర్యాల
మోహన్ 70 - స్టేషన్‌ఘన్‌పూర్
సూర్య క.మం. - నెక్కొండ
మోహనరంగ - వర్ధన్నపేట
లక్ష్మి 70 ఎ/సి - దోర్నకల్
దుర్గ 70 ఎ/సి - కేసముద్రం

ఖమ్మం
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయభాస్కర్ - భద్రాచలం

సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ - మణుగూరు
కళాంజలి - ఇల్లెందు
వెంకటరామ 70 - తల్లాడ
మహేష్ 70ఎంఎం - మధిర
శివం 70 ఎ/సి - సారపాక
బాలాజీ - కల్లూరు
లక్ష్మీకళాశాల ఎ/సి - అశ్వారావుపేట

కరీంనగర్
శివ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర క.మం. - హుజూరాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 - పెద్దపల్లి
హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

సారథి - సైనీ ఫ్లెక్స్ - కుకట్‌పల్లి
చంద్ర 70 - దర్మపురి
శ్రీరామ్ సినిమాస్ - మంథని
ఎస్.ఆర్ సినిమాస్ - మంథని

నిజామాబాద్
దేవి 70 - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పరమేశ్వర - బోధన్
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
బృందావన్ - ఆర్మూర్
రామప్రజ్ఞ - నారాయణపేట

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - గద్వాల్
దేవి 70 ఎ/సి - కొత్తకోట
మనోహర్ - నారాయణపేట
సాయిరాం 70 - అచ్చంపేట

రామకృష్ణ 70 - షాద్‌నగర్
పరమేశ్వరి 70 - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
వనయూరంతి - మఖ్తల్
భువనేశ్వరి 70 - ఐజ
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస 70 - కద్దల్
రమణ - నాగర్‌కర్నూల్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
ఈశ్వర్ మహల్ - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
విక్టరీ ఎ/సి - మిర్యాలగూడ
విష్ణు ఎ/సి - కోదాడ
సుజన ఎ/సి - చిట్యాల
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
మల్లేశ్వరి - తిరుమలగిరి
వసంధర - భువనగిరి
పద్మావతి - నాగర్జునసాగర్
వెంకటరమణ - నేరేడుచర్ల
విజయలక్ష్మి - నాంపల్లి
వెంకటేశ్వర 70 - కోదాడ
అంబర్‌రెడ్డి 70 - ఆలేరు
వెంకటేశ్వర 70 - హాలియా

అదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
మమత ఎ/సి - నిర్మల్
రాఘవేంద్ర - బెల్లంపల్లి
మహంకాళి - కాగజ్‌నగర్
మహానంద - లక్సెట్టిపేట
కమల ఎ/సి - బైంసా
వెంకటేశ్వర - చెన్నూర్
వెంకటేశ్వర - మంచిర్యాల
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
దాయిదత్త - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట
బాలాజీ - జహీరాబాద్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీరాములు ఎ/సి - తాండూరు
శారద ఎ/సి - పరిగి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
లక్ష్మి 70ఎంఎం - దేవదుర్గ
చంద్రహాస్ 70 - గంగావతి
ప్యారామౌంట్ - సిద్దుర్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మికళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.20pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో
SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

- PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
- PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
- PVR ఎం& జోమో - మల్లాపూర్ 1.30pm
- INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.40pm
- INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
- Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
- మిరాజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణ 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మికళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	భ్రమరాంబ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
టివోలి 70 - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.15,4.30,10.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	మహేశ్ 70ఎంఎం - వనస్థలిపురం
తాళ్ళూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm	స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM	తాళ్ళూరి - ఇసిఐఎల్ 2.00PM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.25pm
ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 11.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 11.00am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 7.20pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శ్రీలక్ష్మి - చందానగర్ 3.10pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
PVR ప్రివిఆర్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
PVR ప్రిస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీపోలీస్ - మియాపూర్ 10.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజిగిరి 4.40pm
PVR ఎం& జోమో - మల్లాపూర్ 4.50pm	టివోలి - సికింద్రాబాద్ 10.45,4.45
INOX జిఎస్‌ఎమ్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 7.40pm	స్క్రీమ్‌మాల్ - సనత్‌నగర్ 7.30pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
INOX బిబి మాల్ - కూకట్‌పల్లి 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinepolis సి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	మూవీమాక్స్ - మౌలాలి 1.30pm
Cinepolis సుధా - శాలిబండ 8.05pm	మూవీమాక్స్ - మౌలాలి 4.00pm
Cinepolis డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి. సినిమాస్ - చందానగర్ 4.25pm

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మికళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ఏషియన్ తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM	తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.00AM

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మికళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30AM	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM	11.00,2.00,6.00,9.00

- PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
- PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
- PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
- PVR ఎం& జోమో - మల్లాపూర్ 4.50pm
- INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 11.20am
- ఏషియన్ సినీమాల్ - ఆర్.సి.పురం 4.30pm
- ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 1.25pm
- మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
- జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

NAVODAYA PICTURES 9505093322, 9848028739

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు.. బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీశ్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీశ్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు



ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్‌రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు.



నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కమీష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు.. వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పాముైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.





రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

- భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.

ఉజ్వల యోజన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు ప్రధాన ఉజ్వల యోజన పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దార ఇందుభారతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో అర్హులైన వారు ఈ పథకానికి ఆన్‌లైన్ ద్వారా పూర్తి చేసిన దరఖాస్తు ఫారాన్ని హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్‌లో అందించాలన్నారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫొటోలు, ఎస్సీ, ఎస్టీ అయితే కుల, నివాస ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

మీట్యతండా స్కూల్‌కు కుర్చీల బహూకరణ

ఇనుగుర్తి, మార్చి13 : మీట్యతండా పాఠశాలకు అటవీ అభివృద్ధి సంస్థ ములుగు డివిజన్ మేనేజర్ కరుణాకర్‌రావు బుధవారం 15 కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, నరేష్, సమ్మయ్య, శ్రీనివాస్, వీరేందర్, రమేష్ పాల్గొన్నారు.

విలేజి హైస్కూల్లో పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కేసముద్రం, మార్చి 13 : కేసముద్రం విలేజి జడ్పీహైస్కూల్లో బుధవారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, స్టేషనరీని అందజేశారు. మండల నోడల్ అధికారి కొత్త జగన్మోహన్‌రెడ్డి, సామల నర్సయ్య, మోడెం రాజు, ఎం.రఘోత్తంరెడ్డి, రవి, వెంకన్న, కీర్తి సురేందర్, కత్తెరశాల శ్రీనివాస్, మాసాడి శ్రీను, చిట్ల సంపత్ పాల్గొన్నారు.

నర్సింహులగూడెంలో నో స్మోకింగ్ డే ర్యాలీ

కేసముద్రం, మార్చి13 : పెనుగొండ శివారు నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం నోస్మోకింగ్ డే సందర్భంగా ఫ్లకార్డులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌ఎం కొడిపాక రమేష్, పెరుమాండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

'అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి'

నెహ్రూసెంటర్, మార్చి13 : బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం పట్ల కర్ణాటక బీజేపీ ఎంపీ, మాజీ కేంద్రమంత్రి అనంతకుమార్ హెగ్డే చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని జగ్జీవన్‌రాం, కేటీఆర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సీహెచ్.రాధ, కుక్కల సుధ, సంధ్య, మంకిడి జయ, గుండ్ల పద్మ, రమణ, కాగితాల జ్యోతి, సరోజన,అరుణ, దేవి, ఉపేందర్, దేశబోయిన సతీష్, భాను, గుంజే లచ్చయ్య, వీరన్న పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థులు బుక్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 13 : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ (ఎస్జీటీ) పోటీ పరీక్షకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు బుక్ ఫండ్ కోసం ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుక్ ఫండ్ పొందాలనుకునే మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు www.tsstudycircle.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతీ నిరుద్యోగ అభ్యర్థికి రూ.1500 చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్‌నెంబర్ : 0870-2571192, 040-24071178, 040-27077929ను సంప్రదించాలన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి13 : జిల్లా కేంద్రంలోని మా అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపెల్లి ఉపేంద్రం మాట్లాడారు. బొడ్డుపల్లి కొమురమ్మ, రజితాఉపేంద్రం, మందుల రఘు, కాంపాటి ఉప్పలయ్య పాల్గొన్నారు.



మరిపెడలో సీఎం ఫ్లెక్సీకి ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సమక్షంలో క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు



తొర్రూరు పట్టణంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు



మానుకోటలో సీఎం, ఎమ్మెల్యే మురళీనాయక్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యసంఘం ప్రతినిధులు

జిల్లాలో ఆర్యవైశ్యుల సంబురాలు

● ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటనను హర్షిస్తూ సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

మహబూబాబాద్ టౌన్, మార్చి 13 : రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుప్రకటనను హర్షిస్తూ బుధవారం జిల్లాలో ఆర్యవైశ్యులు సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం బాణసంచాలు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాళ్ల లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించి హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాండురంగయ్య, చీదర వీరన్న, బోనగిరి గిరిధర్‌గుప్తా, జంగాల సదాశివుడు, బోనగిరి ప్రసాద్, రవికుమార్, ఈగ శ్రీనివాస్, తల్లాడ సంతోష్, వేణుగోపాల్, గుంటూరు మురళి, ఫణికుమార్, పార్థు, మహిళాసంఘం అధ్యక్షురాలు సోమ సుమతి పాల్గొన్నారు.

● కేసముద్రం : ఆర్యవైశ్య, మేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేసముద్రంలో వేర్వేరుగా ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మురళీనాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి బాణాసంచాల కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తొనుపునూరి వెంకటేశ్వర్లు, మేరు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయబారపు హరికృష్ణ, అడప రాజు మాట్లాడారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు వోలం రమేష్, కూరెల్లి సతీష్, చిదిరాల వసంతరావు, బచ్చు పరమేశ్వర్, వోలం రాజేశ్వర్‌రావు, తేరాల శ్రీనివాస్, బిజ్జాల వెంకటేశ్వర్లు, మేరు సంఘం నాయకులు పాల్గొన్నారు.

● తొర్రూరు : ఆర్య వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరి గౌరీశంకర్ అన్నారు. తొర్రూరులోని గాంధీ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి వజినపల్లి అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు బిజ్జాల అనిల్‌కుమార్, చాంబర్ అధ్యక్షుడు సురేష్, సంఘాల ప్రతినిధులు సీహెచ్. రాము, రవి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, గాయత్రి, నవీన్, అఖిల్, ప్రసాద్, శ్రావణ్ పాల్గొన్నారు.

● మరిపెడ : అన్ని వర్గాలకు చెందిన అందరి అభివృద్ధి కాంక్షించే ఏకైక సీఎం రేవంత్‌రెడ్డియేనని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. మరిపెడలోని గాంధీ సెంటర్ దగ్గర ఆర్యవైశ్యులు సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించగా రాంచంద్రునాయక్ హాజరై మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగేంధర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, అఫ్సర్, అఫ్జల్, ఆర్యవైశ్య సంఘ బాధ్యులు తల్లాడ వెంకట్రామారావు, మచ్చ వెంకటనర్సయ్య, తల్లాడ సురేశ్, కే.మధు, గర్రెపల్లి శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

● నర్సింహులపేట : ఆర్యవైశ్య సంక్షేమమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఆ సంఘం మండల అధ్యక్షుడు చౌడారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్యవైశ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. సంఘం నాయకులు వెంకన్న, బొల్లం సోమన్న, సోమేశ్వర్, వెంకన్న, ఉపేందర్ ఉన్నారు.

● తొర్రూరు : ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ కోసం ఉద్యమాలు చేసిన ఫలితంగారెడ్డి కులస్తులకు సీఎం ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, విక్రమ్‌రెడ్డి అన్నారు. అశోక్ రెడ్డి, అచ్చిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, అనంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గంగాభవాని ఆలయంలో మంత్రుల పూజలు

● పాల్గొన్న డోర్నకల్, మానుకోట, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు

మరిపెడ రూరల్, మార్చి13 : పురుషోత్తమాయగూడెం ఆకేరువాగు ఒడ్డున బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి నిర్మించిన గంగాభవాని దేవాలయంలో బుధవారం రాష్ట్ర మంత్రులు పూజలు చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి, మహబూబా బాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వవిప్, డోర్నకల్, మానుకోట, ఆశ్వరావుపేట ఎమ్మెల్యేలు జాటోతు రామచంద్రునాయక్, మురళీనాయక్, జారే ఆదినారాయణ బుధవారం గంగభవాని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నూకల నరేష్‌రెడ్డి మామిడి తోటలో విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమాయగూడెం తాజామాజీ సర్పంచ్ నూకల అభినవ్‌రెడ్డి, ఆర్.సత్యనారాయణరెడ్డి, వంటికొమ్ము యుగేంధర్‌రెడ్డి, రఘువీరారెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, గంధశిరి అంబరీష, గుండగాని సుందర్, బాబుగౌడ్, మెంచు అశోక్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.



గంగాభవానిని దర్శించుకుంటున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వవిప్ రామచంద్రునాయక్

పురుగుల మందుతాగిన మహిళ చికిత్స పొందుతూ మృతి

మహబూబాబాద్ రూరల్, మార్చి 13 : చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మహబూబాబాద్ మండలం ఇందిరనగర్ కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. మానుకోట రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. ఇందిరనగర్ కాలనీకి చెందిన మాలోతు అనిత తనకున్న రెండెరాల భూమితోపాటు మరో రెండు ఎకరాలు కౌలు తీసుకుని మిర్చి పంటను సాగు చేశారు. తోటకు నల్లతామర పురుగు సోకి దిగుబడి రాలేదు. దీంతో పంట పెట్టుబడి కోసం తీసుకువచ్చిన రూ.5 లక్షలకు అప్పులకు వడ్డీలు పెరగడం, భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో మనస్తాపానికి గురైన అనిత ఆదివారం ఇంట్లో గడ్డిమందును తాగింది. గమనించిన చుట్టుపక్కల ఇంటి వారు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వెంటనే ఆమెను ప్రైవేట్ వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సనందించారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతురాలికి భర్త నరేష్, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త నరేష్ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జయపురంలో విద్యార్థి..



ముఖేష్ (ఫైల్)

నర్సింహులపేట : చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన జయపురంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. జయపురం గ్రామానికి చెందిన రాసమల్ల ముఖేష్ మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. ఈనెల 5న కాలేజి నుంచి ఇంటికి వచ్చి వారం రోజులపాటు ఇంటికి రాకుండా స్నేహితులతో తిరుగుతుండడంతో తల్లిదండ్రులు మందలించారు. తీవ్ర మనస్తాపం చెందిన ముఖేష్ ఈనెల 10న పురుగుల మందుతాగడంతో కుటుంబసభ్యులు గమనించి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

పొలిటికల్.. హైడ్రామా...!

(3వ పేజీ తరువాయి)

కాలేదని, అరూరి కోసమే ఈ స్థానాన్ని పెండింగ్ పెట్టిందన్న చర్చ జరుగుతోంది. ఇక అరూరి పోటీకి నో చెప్పడంతో అధినేత కడియం కావ్యను అభ్యర్థిగా ఖరారు చేశారన్న చర్చ జరుగుతోంది.

బీజేపీ ఎదురుచూసేది ఆరూరి కోసమేనా?

దేశవ్యాప్తంగా పలుస్థానాలకు రెండో జాబితాను ప్రకటించిన బీజేపీ రాష్ట్రంలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, వరంగల్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. అయితే వరంగల్ స్థానాన్ని అరూరి రమేష్ కోసమే పెండింగ్‌లో పెట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సొంత జిల్లా కావడంతో వరంగల్ స్థానాన్ని పక్కాగా గెలిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందుకే బీఆర్‌ఎస్ నుంచి పోటీ చేయాలని ఆఫరు ఇచ్చినా అరూరి తిరస్కరించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గంజాయి కేసులో నలుగురికి 20 ఏళ్ల జైలు శిక్ష

● ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా

గూడూరు, మార్చి13 : 2021లో నమోదైన గంజాయి తరలింపు కేసులో నలుగురు వ్యక్తులకు 20ఏళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ తీర్పునిచ్చినట్లు ఎస్సై నగేష్ బుధవారం తెలిపారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన షేక్.ఇస్మాయిల్, గూడూరు మండలం కోబల్‌తండాకు చెందిన ధరంసోత్ శ్రీను, బ్రహ్మణపల్లి శివారు హేముతండాకు చెందిన ధరావత్ కిరణ్‌కుమార్, దుగ్గొండి మండలం చాప లబండకు చెందిన పల్లకొండ సాంబమూర్తి గంజాయి రవాణా చేస్తూ గూడూరు మండలంలో పట్టుబడినట్లు చెప్పారు. నాటి పోలీసులు కేసు నమోదు చేయగా, బుధవారం జిల్లా కోర్టులో గంజాయి తరలిస్తున్న నలుగురికి 20 ఏళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు.

గంగమ్మతల్లి దేవాలయంలో చోరీ

గూడూరు, మార్చి 13 : మండల కేంద్రంలోని గంగమ్మతల్లి దేవాలయంలో మంగళవారం రాత్రి హుండీని పగులగొట్టి భక్తులు సమర్పించిన కానుకలను అపహరించుకుపోయారని ఆలయ కమిటీ బాధ్యులు పుట్ట లింగయ్య, బత్తుల మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మతల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన హుండీలో భక్తులు కానుకల అపహరించుపోయారని, సుమారు రూ.6 వేల వరకు ఉంటాయన్నారు. గతంలో కూడా ముక్కుపుడక, విద్యుత్ మోటార్ అపహరించుకుపోయినట్లు తెలిపారు. ఈ విషయంపై గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

నిజాం చెరువు ఎఫ్‌టీఎల్ జాయింట్ సర్వే

మహబూబాబాద్ టౌన్, మార్చి 13 : జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు ఫుల్‌ట్యాంక్‌లెవల్ (ఎఫ్‌టీఎల్) కోసం బుధవారం మునిసిపల్, రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారులు జాయింట్ సర్వే చేపట్టారు. గతంలో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశమై నిజాం చెరువు ఎఫ్‌టీఎల్ గుర్తింపు కోసం ఎంత వరకు చెరువు ప్రాంతం ఉందని జాయింట్ సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, నీటి పారుదల శాఖ డీఈ కిషోర్‌కుమార్ సారధ్యంలో నిజాం చెరువు మత్తడి నుంచి జాయింట్ సర్వేను ప్రారంభించారు. అక్కడి నుంచి గోపాలపురం రోడ్డు వరకు చేరుకున్నారు. రోడ్డు అవతల ఉన్న భూములకు సంబంధించి యాజమానులు తమకు కనీసం నోటీసులు ఇవ్వకుండా సర్వేలు చేయడమేంటని, తాము లే అవుట్ ఉన్న ప్లాట్లను కొనుగోలు చేశామని, ఇదికోర్టు పరిధిలో ఉందని తమకు ఉన్న ఆధారాలను అధికారులకు చూపిం చారు. వారు ఇచ్చిన పత్రాలను అధికారులు పరిశీలించారు. నిజాంచెరువు సర్వేకు సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు.

'ధూమపానం ఆరోగ్యానికి హానికరం'

మహబూబాబాద్ టౌన్, మార్చి 13 : ధూమపానంతో ఆరోగ్యానికి హాని కరమని, పూర్తిస్థాయిలో పొగాకు ఉత్పత్తులను నిషేధించాలని సామాజిక వెత్త, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ)సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. పొగత్రాగే వారిలో ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు, లంగ్ క్యాన్సర్ , గుండె జబ్బుల బారిన పడే ప్రమాదముందన్నారు. మహబూబాబాద్ పట్టణ శివారు హైమాగార్డెన్స్ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పొగాకు వ్యతిరేక దినోత్సవం (నో స్మోకింగ్ డే)ను నిర్వహించారు. కురవి జడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు వంకాయలపాటి లెనిన్‌బాబు, , మెడికల్‌ఆఫీసర్ శ్రవణ్‌కుమార్, కేసముద్రం వైస్‌ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థప్రతినిధులు సహజ, జంగిలి, రాఘవేంద్రరావు, గుగులోతు కోటేష్‌నాయక్ పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : ఎస్పీ

మరిపెడ, మార్చి 13 : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ హెచ్చరించారు. బుధవారం ఆయన మరిపెడ పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌ల్లోని లాకప్ రూం, ఎస్‌హెచ్‌వో ఆఫీస్, రైటర్‌రూం, టెక్‌టీమ్, మెన్‌రెస్ట్ రూం, రిసెప్షన్ గదిని పరిశీలించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. పెండింగ్ కేసులను సత్వరం విచారించాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న స్టేషన్ భవనాన్ని సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు డీఎస్పీ సురేశ్, మరిపెడ సీఐ హతిరామ్, ఎస్సై తాహెర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ముగిసిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 13 : జిల్లాలో ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు బుధవారం ముగిశాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 19 సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన ప్రథమ సంవత్సర జనరల్, వొకేషనల్ పరీక్షలకు 4,634 మంది హాజరు కానుండగా 4,372 హాజరుకాగా 262 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్య నారాయణ తెలిపారు. జనరల్ విభాగంలో 3,674 మంది హాజరు కానుండగా 3524 (95.92 శాతం)మంది హాజరు కాగా 150 మంది గైర్హాజరయ్యారని, వొకేషనల్ విభాగంలో 960 మంది హాజరు కానుండగా 848 (88.33 శాతం) మంది హాజరు కాగా 112 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్, డిబార్‌లు కానీలేవని తెలిపారు.

'నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి'

కురవి, మార్చి 13 : వేసవిలో గ్రామాల్లో, తండాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రభుత్వవిప్ జాటోతు రాంచంద్రునాయక్ అధికారులను ఆదేశించారు. నీటిఎద్దడిపై కురవి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రిడ్ డీఈ స్వామిదాసు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనూష, ఏఈలు ప్రీతి, సుమన్, కురవి తహసీల్దార్ సునీల్‌రెడ్డి, సీరోలు తహసీల్దార్ శారద, ఎంపీడీవో వీరబాబు, ఎంపీపీ గుగులోతు పద్మావతి పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో సమన్వయంతో పని చేయాలి

● కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోలీసు, రెవెన్యూ, ఎన్నికల విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ ఎక్సైజ్, ఎన్నికల విభాగం అధికారులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, ఖర్చులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్‌టీం, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ, సి-విజిల్, సువిధ యాప్, సరిహద్దుల్లో చెక్‌పోస్టుల నిర్వహణ, ఆయుధాల అప్పగింత, ఎన్నికల సమయంలో అనుమతులు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంతో జిల్లాలో మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీగా అమలు చేయాలని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకంగా ఉంటుందని, అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఈవీఎంల తరలింపులో ఆర్మ్డ్ ఫోర్స్ తదితర పోలీస్ విభాగాల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ప్రతీ ఒక్క ఉద్యోగి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కిందకు వస్తారని అన్నారు. అందుకనుగుణంగా ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మానుకోట, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలయందు ఒప్పంద ప్రాతిపదికన (కాంట్రాక్టు) గౌరవవేతనం పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిన అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ (6) ఖాళీలుండగా రూ.1.90 లక్షల వేతనం, అసోసియేట్ ప్రొఫెసర్ (22) వేతనం రూ.1.50 లక్షలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ (12) రూ.1.25 లక్షలు, ట్యూటర్ (29), రూ.55 వేలు, సీనియర్ రెసిడెంట్స్ (27), వేతనం రూ. 92,575 ఉంటుందన్నారు. పైపోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, కులం, నివాసం, ఇతర ధ్రువీకరణ పత్రాలు ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఈనెల 16న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్యకళాశాలలో హాజరు కావాలని తెలిపారు. వయోపరిమితి 31 మార్చి 2024 నాటికి 69 సంవత్సరాలలోపు కలిగి ఉండాలని పోస్టుల ఖాళీలు, ఇతర వివరాల కోసం కళాశాలవెబ్‌సైట్ http://gmc.mahabubabad. org/ నందు చూడాలని సూచించారు. పూర్తి వివరాలు నోటిఫికేషన్ ద్వారా పొందవచ్చన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి ఏపీవో అక్రమ వసూళ్లు?

● ఏపీవోను తొలగించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల డిమాండ్

కొత్తగూడ, మార్చి13 : ఫీల్డ్ అసిస్టెంట్‌ల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఏపీవో భీమ్లానాయక్‌ను తొలగించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలోబుధవారం సాయంత్రం ఏపీవో భీమ్లానాయక్‌కు ఫీల్డ్ అసిస్టెంట్లకు మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు దనసరి శ్రీరాములు మాట్లాడుతూ ఏపీవో తనఇంట్లో శుభకార్యాలకు గొర్రెలను కొని ఇవ్వాలని, హెల్మెట్ కొని ఇవ్వాలని, రీచార్జ్ చేయాలని వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దీంతో పాటు అక్రమ వసూళ్లకు వేధింపులకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. సహకరించని ఓ గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తానని ఏపీవో భీమ్లానాయక్ హెచ్చరించి సిబ్బంది వాట్సప్ గ్రూప్ నుంచి తొలగించాడని పేర్కొన్నారు. వేధింపులు తాళలేక ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్యకు యత్నించడంతో తాము అడ్డుకున్నామని పేర్కొన్నారు. ఏపీవో తీరును ఎంపీడీవో రవీంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. వెంటనే ఉన్నాతాధికారులు స్పందించి ఏపీవోను తొలగించాలని శ్రీరాములు కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి

● కాంగ్రెస్ పార్టీ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్

కొత్తగూడ, మార్చి 13 : నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా మానుకోట పార్లమెంట్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేశానని, ఓడిపోతామనే భయంతో అభివృద్ధి చేయలేదని ఎంపీ కవిత తనపై ఆరోపణలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ విమర్శించారు. కొత్తగూడ మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బలరాంనాయక్ మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూప్ సింగ్, జిల్లా నాయకుడు లావణ్య వెంకన్న, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, గంగారం మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్, నాయకులు రాజం సారంగం, తోలెం అనంతరావు, సుభాష్ రెడ్డి, వల్లెపు రంజిత్, నేముల ప్రశాంత్, కుంజ భిక్షపతి పాల్గొన్నారు.

డోర్నకల్‌లో అదనపు కలెక్టర్ పర్యటన

డోర్నకల్, మార్చి 13 : మునిసిపల్ కేంద్రంలో బుధవారం అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో పర్యటించారు. తొలుత న్యూనెహ్రూ స్ట్రీట్‌లో ఇటీవల కొందరు వ్యక్తులు వేసిన ప్రైవేట్ వెంచర్‌ను పరిశీలించారు. లే-అవుట్ అనుమతులను వారి వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డోర్నకల్ బందం చెరువు సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డును పరిశీలించారు. డంపింగ్‌యార్డును దూరంగా ఉండే విధంగా చూడాలని మునిసిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డిని ఆదేశించారు. ఆపై మహబూబాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

తాగునీటికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

తొర్రూరు, మార్చి13 : వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సాహెబ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటికి ఓపెన్ బావులను అద్దెకు తీసుకోవాలని, గతంలో వేసిన బోర్లు షఫ్లింగ్, మరమ్మతులు, పైప్‌లైన్‌ల రిపేర్‌లు తదితర పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. 15వ ఫైనాన్స్ నిధులను వాడుకోవాలని తెలిపారు. ఈజీఎస్ పనులను వేగవంతం చేయాలని, లేబర్‌కు పేమెంట్ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. ఎంపీవో గౌస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆయా కార్యదర్శులు తదితరులు ఉన్నారు.